‘ఇందిరమ్మ’ లబ్ధిదారులకు ఊరట

- ఇంటి నిర్మాణ వ్యయాన్ని తగ్గించేందుకు చర్యలు
- సిమెంట్, స్టీల్, ఇసుక యజమానులతో సమావేశాలు నిర్వహిస్తున్న అధికారులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



ఆలేరు : పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చింది. ఎంపికైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి సర్కారు రూ.5లక్షల వరకు ఆర్థికసాయం అందిస్తుంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల మొదలు కావడంతో సిమెంట్, స్టీలు ధరలను ఆయా సంస్థలు పెంచాయి. దీంతో ఇంటి నిర్మాణం పూర్తి చేయడానికి సుమారు రూ. 7- రూ.8లక్షల వ్యయం అవుతుండడంతో కొంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు వెనుకంజ వేస్తున్నారు.

నిర్మాణ వ్యయాన్ని తగ్గించేందుకు..

లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ వ్యయాన్ని తగ్గించేందుకు అధికారులు చర్యలు మొదలు పెట్టారు. కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులు సిమెంట్, స్టీల్, ఇసుక, ఇటుక బట్టీల యజమానులతో పాటు మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించి ధరలను తగ్గింపు విషయాలపై చర్చిస్తున్నారు. ధరలను వీలైన మేరకు తగ్గించేలా వ్యాపారులను ఒప్పిస్తున్నారు. ప్రతి సామగ్రి ధరకు పరిమితిని విధించి, అదే ధరకు లబ్ధిదారులకు విక్రయించాలని నిర్ణయిస్తున్నారు. ఎంఆర్‌పీకి వీలైతే ఎంపీఆర్‌పై 5నుంచి 10శాతం ధరను తగ్గించి సామగ్రి విక్రయించాలని వ్యాపారులకు స్పష్టం చేస్తున్నారు. దీంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వ్యయం తగ్గుతుండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకే వర్తింపు..

తగ్గించిన నిర్మాణ సామాగ్రి ధరలు కేవలం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకే వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణ సామాగ్రి ధరలపై ఆరా తీస్తామని.. సమావేశంలో నిర్ణయించిన ధరలను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

ఉచితంగా 8ట్రిప్పుల ఇసుక

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు 400 ఎస్ఎఫ్‌టీకి 8ట్రిప్‌ల ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందించనుంది ఒక ట్రిప్పు ఇసుక 2.5మెట్రిక్ టన్నులు ఉంటుంది. 500 ఎస్ఎఫ్‌టీ ఇంటికి 10 ట్రిప్‌ల ఇసుకను ఉచితంగా ఇస్తారు. కేటాయించిన ఇసుకను రెండు దశలో తరలించేందుకు తహసీల్దార్ అనుమతి ఇస్తారు. మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇచ్చిన తరువాత ఇందిరమ్మ ప్రొసిడింగ్ ప్రతిని పరిశీలించి సదరు లబ్ధిదారుడికి ఉచిత ఇసుక తరలింపునకు తహసీల్దార్ తుది అనుమతి ఇస్తారు.

వివిధ దశలో నిర్మాణాలు..

పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో 17 గ్రామాల్లో 761, రెండు విడతల్లో 8,191 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో సుమారు నాలుగు వేల ఇళ్లు వివిధ దశలో ఉండగా, కొన్ని పూర్తయ్యాయి.

నిర్ణయించిన ధరలు ఇలా..

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు 12ఎంఎం స్టీలు రాడ్లకు కిలో రూ.54లకే విక్రయించాలని సూచించారు.
- సిమెంట్ బస్తా రూ.250- రూ.300కు మించ రాదని స్పష్టం చేశారు.
- లేబర్, రవాణా చార్జీలు, ట్రాక్టర్ అద్దె కలుసుకొని ఒక ట్రిప్పు ఇసుకకు లోకల్‌లో అయితే రూ.15వందల ధరను ఖరారు చేశారు. అదే నాన్ లోకల్‌కు ఒక ట్రిప్ ఇసుకకు 15వందలకు అదనంగా రూ.100-200 మాత్రమే తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.
- ఇంటి నిర్మాణ పనులు చేసే మేస్త్రీలు ఒక చదరపు అడుగు (ఎస్ఎఫ్‌టీ)కు రూ.350 తీసుకోవాలని సూచించారు.
- ఒక ఇటుకకు రూ.7–8 ధరను నిర్ణయించారు.

ఆర్థిక భారం తగ్గుతుంది



“నిర్మాణ సామగ్రి ధరలు తగ్గించడం సంతోషంగా ఉంది. సుమారు రూ.2లక్షల వరకు ఆర్థిక భారం తగ్గుతుంది. ధరల తగ్గింపుపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

–కొరుటూరి లక్ష్మి, ఇందిరమ్మ లబ్ధిదారురాలు, మంతపురి

సంతోషంగా ఉంది



“సిమెంట్, స్టీలు, ఇసుక, ఇటుక తదితర నిర్మాణ సామగ్రి ధరలను తగ్గించడంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వం అందించే రూ.5లక్షల సాయంతోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చు. ధరల తగ్గించినందుకు సంతోష పడుతున్నాం.

–పల్లె లక్ష్మి, ఇందిరమ్మ లబ్ధిదారురాలు 5వ వార్డు ,ఆలేరు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



“వాగుల నుంచి ఉచిత ఇసుక తరలింపు పకడ్బందీగా జరిగేలా పోలీసు, రెవెన్యూ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేస్తున్నాం. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత ఇసుక తరలింపునకు అనుమతి ఇస్తున్నాం. నిబంధనలు అతిక్రమించిన, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

– వి. ఆంజనేయులు, తహసీల్దార్, ఆలేరు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు విద్యుత్ సరఫరాలో గురువారం అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేడయంతో పాటు పాటు డీటీఆర్‌ల మార్పుతో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలలను పనిలో పెట్టుకోవద్దు

భువనగిరిటౌన్ : బాలలను పనిలో పెట్టుకోవద్దని భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్ అన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బుధవారం పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఓ దాబాలో పని చేస్తున్న బాలకార్మికుడిని గుర్తించి దాబా యజమానిపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఎస్ఐ కుమారస్వామి, బాలరక్ష అధికారులు, సీడబ్ల్యూసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేతాజీ యువజన మండలి అధ్యక్షుడిగా మురళీకృష్ణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యాస మహేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, నాయకులు దొంతరబోయిన భాస్కర్, నాతి మల్లిఖార్జున్ గౌడ్, పాల్గొన్నారు.

సమావేశానికి తరలిరావాలి

ఆలేరు: హైదరాబాద్‌లో ఈ నెల 4న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

నియోజవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ : ఈ నెల 5న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాల ని పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్‌నర్సయ్య, బక్క రాంప్రసాద్, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, మాజీ వైస్ ఎంపీపీ కొరుకొప్పులు కిష్టయ్య, నాయకులు సముద్రాల కుమార్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

బీబీనగర్: ఈ నెల 9న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గాడి శ్రీనివాస్, కార్మిక నాయకులు యాదమ్మ, ఈశ్వర్, యాదగిరి, మహేష్ పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సందెన శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని గౌసకొండ గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వంగూరి కొండల్ , మండల అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, స్వామి, అనిల్, పరమేశ్, కిషన్, నాగరాజు, రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఆత్మకూరు(ఎం): మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ మల్లెల రామచంద్రయ్య బుధవారం యాదగిరిగుట్టలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరుపు యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, నాయకులు బత్తిని ఉప్పలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

మండలంలోని కూరెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నార్కట్‌పల్లి రవి బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పలయ్య యాదవ్ పాల్గొన్నారు.

జల్లి నర్సింహులుకు సన్మానం

ఆలేరు: గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జల్లి నర్సింహులును ఆలేరు పట్టణ కేంద్రంలో పలువురు కురుమ సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం, పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, కొన్నె మల్లేష్ పాల్గొన్నారు.

గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి



పాఠశాల భవన యజమానితో మాట్లాడుతున్న గురుకులాల జోనల్ ఆఫీసర్ విద్యారాణి

మోత్కూరు : మోత్కూరులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గురుకులాల జోనల్ ఆఫీసర్ ఎస్.విద్యారాణి అన్నారు. బుధవారం గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల సమస్యలపై భవన యజమానితో మాట్లాడి ఒకదాని తరువాత ఒకటి పరిష్కరిస్తున్నామని తెలిపారు. త్వరలోనే టాయిలెట్స్‌కు నీటి సరఫరా, కిటికీలు, తలుపులు,భవనానికి పెయింటింగ్ వేయించనున్నట్లు తెలిపారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ శారద, భవన యజమాని చొగోని సత్యం గౌడ్ ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ డిమాండ్ చేశారు. మోత్కూరులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొండగడప గ్రామంలో కేటాయించిన స్థలంలో గురుకుల భవనాన్ని నిర్మించాలన్నారు. ఆయన వెంట ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాంపాక చందు, సారగండ్ల శివ, చిప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జోనల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు బుధవారం తనిఖీకి విచ్చేసి విద్యార్థులచే పెయింట్ వేయించిన ఆ శాఖ జోనల్ అధికారి విద్యారాణిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు డిమాండ్ చేశారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పుట్టల ఉదయ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణగిరీశుడికి అష్టదళ పాదపద్మార్చన సేవ



స్వామివారికి పాదపద్మార్చన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి: పట్టణంలోని స్వర్ణగిరి క్షేత్రంలో వేంకటేశ్వరస్వామికి బుధవారం 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన సేవ నిర్వహించారు. అనంతరం కనుల పండువగా స్వామివారి నిత్య కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం సుమారు 3వేల భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ, కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో 6,7,8తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రవేశ పరీక్ష ఈ నెల 7న ఉదయం 10:30గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9700009708 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

‘సిగాచి’ ఘటనపై ప్రధాని మోదీ మొసలి కన్నీరు

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్. వీరయ్య



మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

భువనగిరిటౌన్ : రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.2 లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొసలి కన్నీరు కారుస్తున్నారని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్. వీరయ్య విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచి కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రూ.2 లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉన్న కంపెనీ ఎండీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పెంటయ్య పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలి



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్



తుర్కపల్లి : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఇటుక, సిమెంట్, స్టీలు వ్యాపారులు, తాపీమేస్త్రీలు , పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్ఐ మల్లయ్య, ఏఈలు గాలయ్య, సురేష్, ఎంపీవ రవూఫ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలోని నీర్నెముల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేష్ నాయకులు నోముల ప్రవీన్, నోముల ధనలక్ష్మి, ఆవుల క్రాంతి, నోముల విష్ణు, సుర్వి అశోక్, ముత్యాల శివ, నోముల స్వామి, శివ, కృష్ణ, సుర్వి భాను, ఓర్సు తిరుమలయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అయ్యే మెటీరియల్ ధరల నిర్ణయంపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సిమెంట్, ఐరెన్, బ్రిక్స్, కంకర సప్లయ్ దుకాణదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి ఆయా షాపుల యాజమానులు సహకరించి ధరలను తగ్గించాలని కోరారు. సమావేశంలో పలువురు అధికారులు తపాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దేశ్యా నాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డీఈ శ్రీరాములు,హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



సభ్యత్వం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

మోత్కూరు : ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవోతో ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షుడు బోయ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కరుణాకర్, జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య, వెంకటయ్య, మేడి వెంకటేశ్వర్లు, దర్శనం వెంకన్న, మల్ల య్య, యాదయ్య, సరోజ, శ్రవణ్‌కుమార్, శంకర్, వెంకటేష్, నర్సింహ, తిరుమలాదేవి, రవి, తిరుపతి, జయశ్రీ, శ్రీనివాస్, రవికుమార్, లలితకుమారి, నరేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

భువనగిరిటౌన్ : ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి సాయికృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పర్మిట్ లేకుండా ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ. అసద్, మండల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, ఉగ్గి దుర్గా ప్రసాద్, బండిరాల శివ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్ ఎన్నిక

రామన్నపేట : మండలంలోని జనంపల్లి పాల సంఘం ఎన్నికను బుధవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా బండ దామోదర్‌రెడ్డి, డైరెక్టర్లుగా కృష్ణయాదవ్, బండ పులేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోగు పద్మ,అక్కెనపల్లి నాగేష్, బట్టు నర్సింహ, గోగు మాధవి, పోచబోయిన చిననర్సింహ, మల్లేష్, ఎరబోయిన యాదయ్య, కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

గుండాల : మండలంలోని వెల్మజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కొమ్మగల్ల దయాకర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు చెల్లించాలన్నారు. ఆయన వెంట కోల పరశురాములు, బుచ్చిరాములు, సంపత్‌రెడ్డి, నాగార్జున, మధుకుమార్, నరేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



యాదగిరిగుట్ట : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన నడిగోటి యాదమ్మ మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్నె జ్యోతి వీరేశం బుధవారం యాదమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, అవి లయ్య, లింగయ్య, నరేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన భాషపెల్లి ఉపేందర్ ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బుధవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దుల బాల్‌రెడ్డి, వై.వెంకట్ రెడ్డి, ఎ.రంజిత్‌రెడ్డి, సిహెచ్.యాదగిరి, వెంకన్న, మహేష్, ఎల్లేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో 1996- 97 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి గజరాజు నిర్మల ఇటీవల మృతి చెందింది. ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.60వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్ పేపర్‌ను మృతురాలి కూతురుకు అందజేశారు. కార్యక్రమంలో కోరె బీరప్ప, కాశీనాద్, చెరుకు విష్ణు, సత్తిరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి బేతి రవిని బుధవారం ఆ యూనియన్ నాయకులు పరామర్శించారు. జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డిలు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తునికి దశరథ, అప్పలరెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆందోళన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆలేరురూరల్ : ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రోడ్లపై ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7200 కోట్ల స్కాలర్ షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బెజాడీ కుమార్, మధు, మహేష్, మధు, క్రాంతి, కార్తిక ఉదయ్, భానుచందర్, నరేష్ పాల్గొన్నారు.


పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాములాంటిది : ఏసీపీ



యాదవరెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథకుమార్

చౌటుప్పల్ : పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాములాంటిదని ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఎస్ఐ యాదవరెడ్డి సన్మానోత్సవ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మథకుమార్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత



దాత తడక రమేశ్ అందజేసిన నోట్‌బుక్స్‌తో విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే మండల టాపర్‌గా నిలిచిన బొమ్మ జతిన్‌కు రూ. 30వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండీ రియాజ్, తడక వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీకే రాజారెడ్డి, బ్యాంక్ వైస్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత



ప్రవచనాలు చేస్తున్న చైతన్యానంద స్వామిజీ

భూదాన్‌పోచంపల్లి : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ జగద్గురు గీతాశ్రమ వ్యవస్థాపకు డు జ్ఞాన చైతన్యానంద స్వామిజీ అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల ఆధ్యాత్మిక జ్ఞాన యజ్ఞ సప్తాహం బుధవారం ముగిసింది. కార్యక్రమంలో మార్కండేశ్వరస్వామి దేవాలయకమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగము వ్యవస్థాపక అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, అధ్యక్షుడు బల్ల దుర్వాసులు, ప్రధానకార్యదర్శి గుర్రం కృష్ణ, నాగయ్య, తడక ఆంజనేయులు, నరహరి, దోర్నాల వెంకటేశం, మాచర్ల కృష్ణానంద, లక్ష్మయ్య, నర్సింహ, పుప్పాల నాగేశ్వర్, నరేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

రజకులకు రుణాలు ఇవ్వాలి

బొమ్మలరామారం : రజకులకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేసి జీవనోపాధి కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో బుధవారం నిర్వహించిన రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ శ్రీనివాస్, ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, వెంకటేష్, బాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు, భూములు,నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అవగాహన

తుర్కపల్లి: మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఆయుర్వేద వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ చెన్న గోపి, ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య, బార్గవ, రామరావు, కోటేశ్వరరావు, ఆకుల లక్ష్మి, పడాల చంద్రం , దేవయ్య, బలరాం, కందుకూరి అమర్, సిద్దులు, మడిగే స్వప్న, సుంకరికుమార్ పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

చౌటుప్పల్ : చేనేత రుణాలను మాఫీకి రూ. 33కోట్లు విడుదల చేయడంపై డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రుణాలమాఫీతో చేనేత సంఘాలు, నేతన్నలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు.

విద్యార్థులకు అభినందన

చౌటుప్పల్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాల్లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బుధవారం కళాశాల ప్రిన్సిపల్ మహేందర్‌రెడ్డి విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.